
శ్రీ శైలమల్లేశ్వర స్తోత్రములు







[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]


[illegible]

[illegible] 500 [illegible]

[illegible]

1921

[illegible] 0-2-0



భక్తవరేణ్యులారా,

శ్లో॥ "శ్రీశైలశిఖరందృష్ట్వా! పునర్జన్మంనవిద్యతే"

అను శ్లోకము ననుసరించి శ్రీశైలశిఖర దర్శన మాత్రముచేతనే జనులకు జన్మరాహిత్యము కలుగుచున్నది. ఇది భూకైలాసమని చెప్పుటకు సందియము లేదు. ఏలననగా పరమశివుడు కైలాసమునుండి యిందు గౌరి, గంగ, భ్రమరాంబ యను మువ్వురయిన శక్తిసమేతుడై వెలసినటులును, అమ్మహాలింగము నొరులెవరును బ్రతిష్ఠించి యుండలేదనియు దెల్పు శ్రీశైలఖండాది గ్రంథములే ప్రబల ప్రమాణములు. మరియు నిందు కల్పవృక్షకామధేను చింతామణ్యాది సమస్త భాగ్యములును కలవనియు,

సమస్త శైవులు నిక్షేత్రీవంద్య శివుని సేవించుచు స్నానము గ్రంథనిదర్శనములు పెక్కులుగా గలవు. భక్తికెంత తరచిచూచినను ఇందలి మహిమలకు మేర లేదు. ఇది శ్రీమద్గురుమూర్తులయినట్టియు, మన్నిగమాగమ వీరశైవాచార సంపన్నులయినట్టియు, తణుకు తాలూకా మైతంపూడగ్రహార నిలయులయి యుండిన శ్రీచాగంటి వంశపావనులయిన వీరభద్రారాధ్యశేఖర వరప్రసాదలబ్ధమయి నీగ్రంథము రచియింపగలిగితిని. ఇందలి భక్తిభావనల తెన్నుగ గ్రహించి యెల్లరుఁ గృతార్థులగుటకు గోరుచున్నదానను.

ఇట్లు విన్నవించు,

భక్తజనవిధేయురాలు,

చాగంటి వీరమ్మాంబ.

ఓం శివాయ



తే॥ శ్రీ రమానాథ ముఖ్య సంసేవితాంఘ్రి
మహితసురపూజితాంగ సన్మాన్యచరిత
యఘచయవినాశ శ్రీభ్రమరాంబికేశ
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ పూర్వసుకృతంబు నరులకు బాగయదేని
నీదు దరిశన మబ్బునే నిత్యలింగ
ముందుగా నీకటాక్షంబె ముఖ్యముగద
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ఆలకింపుము ప్రార్థన మానసమున
ననఘ మీదర్శనం బెన్నడబ్బుననుచు
నభిలషింపంగ సాఫల్యమయ్యె నేడు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ఎన్న శాశ్వతమెయ్యది యిహమునందు
కన్నమూసిన సర్వంబు సున్నయెకద
తరుణమొసంగ నిలువదీ తనువు ధాత్రి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

॥ యాశయయాకానన ప్రాంతమెల్లజూడ
క్షేత్రమెజూడ భ్రామర ప్రకృతిజూడ
దైవమాహాత్మ్యమెజూడ సంతసమగు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ఎందుజూచిన మహనీయ సందిగములు
పరమపావనలింగముల్ పరిఢవిల్లు
పారమేలేదు నీదివ్యభక్తతతికి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ లొంటినుకృతంబు లేనిముక్కంటినీదు
దివ్యపాదాబ్జభక్తిలో దిట్టమునవె
యుక్క్షేత్రంబుగని బుద్ధి బుట్టగలదె
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ శారదప్రభాసుగాన మధ్భరముతైన
యెన్నియోపాట్లు త్రోసిపుచ్చిలికాళ
పరమవైరాగ్యమనులకు భయములేదు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ బహుపురాతనమైన యారామవైఖరిల
మహిమలపురాణమలు నెన్న మోక్షములును

ప్రాపియుండిరో సత్య-పవిత్రములిల
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ బాలురైనను కడుపసిబాపలైన
ముదుసలులునైన నీశైలమునకుజనగ
వెరవకింతయునభిలాష నరుగుచుంద్రు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ శిఖరదర్శనమాత్రాన చెంటికైన
జన్మరాహిత్యమందురు సద్విబుధులు
నిన్నుదర్శించుఫలమింక నెన్నవశమె
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భక్తునాలాపమునువిని పలురయమున
కటకటాయని వానినిగాచునట్టి
శీలమదినీదిగాకయే వేలుపుకగు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భక్తవత్సలయొకపరి భక్తినీరాక
నిన్ను స్మరియించినంతనె నిండుముదము
యిపునునీదర్శనానంద మొసగనోసగు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ నాస్వమునిమనమ్ము క్షణగొల్పి సత్ఫలంబు
గొననివారెందు తనను గనగరారు
వలవనీపాటిదైవంబు ధరనెవండు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస।

తే॥ ఎవ్వడేరీతిభావించి యీశనిన్ను
నమ్మియుండునో యట్టిచందమ్ము వాని
గరుణారక్షింతువయ్య సాక్షాత్కరించి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భూతిరుద్రాక్షమయము నీభూమియెల్ల
లింగమయమెల్ల భక్తాళిలీలలెందు
మహితసత్కీర్తిసాంద్ర సన్మాన్యచరిత
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భక్తమందార నినుచేర భయములేదు
శీకగాకారజంతుల శాకరమగు
జ్ఞానసంధాన నీకటాక్షమునకాదె
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ దశరథసుతుండు తొల్లినిదానసవిభు
నథముసర్చి తదీయపాపమ్మువిను

నిందునను గాంచ పొందనోయిందుమౌళి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ నీదుభక్తులశోధించు నీమమెంచి
యెన్నియోహాసములు చేష్టలెనయ నీవు
నిన్నుదెలియంగ వశమానె నీలకంఠ
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ తమ్ముచూలికినైనను దుస్తరమటన్న
తరమెమమువంటివారికి దైవరాయ
యలరునీదివ్యభూమి మహాత్మ్యమెన్న
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ భళిరనీతీర్థవాసుల భాగ్యమేమి
పరమపావనఘట్టముల్ సరళవేది
మొదలుగాగలనిధులును ముదమునొదవు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ఇష్టసంకల్పసిద్ధులై యొసగువారు
పూర్ణవైరాగ్యభాగ్యంబు వారయువారు
నుస్థిరంబుగనిను గొల్చు సుగుణధనులు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ మనసుఖిలోంచి భక్తులమనుచుశిల
మూనియుండుటజేసియే మానివంద్య
విపినమద్యంబునందున వెలసియుండి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ పంచమఠములుకోనేళ్లు భాసురముగు
బిల్వవనపంక్తినందులు బెడగుమీరు
దేవళంబులు నీకడఁ దేజరిల్లు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ త్రిపురసంహారమొనరించి దేవతలకు
భీతిమాన్పిమనిచిన భాతిదెలుపు
కమలపండువుఁ త్రిపురాంతకంబుగంటి
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ సురలకైనను వర్ణింపతరముగాదు
సూర్యచంద్రులమీరి సుషుమ్నగతిని
పరమశివుజూపుచుకట్టల పర్వతంబు
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ వర్ణనాతీతక్షేత్రంబొప్పు స్వామినీదు
క్షేత్రమాహాత్మ్య నరయుచు క్షితితలమున

నింతటిమహాత్మ్య లేదని యెంత్రుజనులు
శ్రీగిరి.................చిద్విలాస॥

తే॥ విమలజలపూరితంబులై వినుతిగాంచి
గ్రాలుపాతాళగంగ లింగాలఘట్ట
ములనుగనుగొంటిస్నానంబు సలుపఁగొంటి
శ్రీగిరి.................చిద్విలాస॥

తే॥ అరసిఘంటార్కసిద్ధేశు నాలయంబు
మ్రొక్కితల్లింగమునకు గేల్మోడ్చి విమాన
బింహతీర్ధంబుఁజూచి తానందమలర
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ ముజ్జగంబులదారవని మోహమలర
జాటునీవైభవోన్నతుల్ సంతతంబు
మంగళప్రదదివ్య సన్మునివంద్య
శ్రీగిరినివాస మల్లేశ చిద్విలాస॥

తే॥ నీసమక్షంబ జనులకు నిత్యపాట
సన్నిధినివీడి మటుమాయసదనములకు
తరలిపోవంగనిసుమంత తలపురాదు
శ్రీగిరి.................చిద్విలాస॥

తే॥ కోలనులకు నెల్లదివ్యమౌ కోలనుగంటి
శ్రీసరస్వతిపేరిట వెలుగుచుండు
దనిదరిగుహాలంబునందు దివ్యమునులు
శ్రీగిరి ....చిద్విలాస॥

తే॥ ఘోరమౌకాళ్ళమలదాట నద్భుతమగు
గుహాలవిలసిల్లు భీముని కోలను వెలయు
నందుమహిమలువినగ నానందమొదవు
శ్రీగిరి.................చిద్విలాస॥

తే॥ అనఘుడైనట్టి భీమసేనాఖ్యుడిందు
తనమనోరూఢిభావించి దనుజహారణ
నీకటాక్షంబుబడసిన నియతిదెలుపు
శ్రీగిరి.................చిద్విలాస॥

తే॥ పుష్పితారామములతోడ ముద్దుగుల్క
కోమరుమారుసుకోనెల్లఁ గొదవలేక
మహిమవిలసిల్లు నోంకారపర్వతంబు
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ స్వామిభక్తులుమార్గ విశ్రాంతిదీర్ప
దేహమాలిన్యములువీడి తేజరిల్ల

ననుగుణాంబుగ మహానంది యలరుచుండు
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ ఇందుచిత్రింబులెల్ల నక్షేంద్రమాలి
నీప్రభావంబులే దెల్పు నిగమవేద్య
నరిందులునుమందిరములు మెండు నాగభూష
శ్రీగిరి..............చిదిలాస॥

తే॥ నలుదెసలనందిముఖములు నిర్మలధార
లలవిలేకుండఁ గుండంబులందువాయు
నందుమంటపములపూజ లలరుచుండు
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ అమ్మునీశులు నీప్రాపునరసియిందు
జపతపంబులు సేయుచు జననమరణ
దుఃఖవారాసితరియింతురి దురితనాశ
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ వింటిమఱిఁ జెక్కు మహిమలు వెలసినట్లు
వానిశులభత సేవింప వశముగాక
నచ్చెరువుపొందినమతి సనఘచరిత
శ్రీగిరి..............చిద్విలాస॥

తే॥ ఎన్నియుగములనుండి భాసిల్లునదియొ
నీమహత్త్వ లసత్ప్రభావంబు నిర్ణయింప
నలవిగాకుండె గ్రంథంబు లందునెందు
శ్రీగిరి............చిద్విలాస॥

తే॥ దీనబాంధవనీకృప తేటపడియె
సురలు మొరలిడ గరళంబు జోద్యమమర
నీదుకంఠంబునందున నిలిపినపుడు
శ్రీగిరి............చిద్విలాస॥

తే॥ మాయసంసృతి క్లేశముల్ పాయుచున్న
నీదు సాన్నిధ్యమందున నిలిచియున్న
నెంతపాపాత్ముకడునైన నీశ్వరేశ
శ్రీగిరి............చిద్విలాస॥

తే॥ తాపత్రయములకు నెన్నదావానలంబు
భక్తజనసేవితంబు శోభాన్వితంబు
నీనమఃపంబు నిరతంబు నిర్మలంబు
శ్రీగిరి............చిద్విలాస॥

తే॥ ఎన్ని తీర్థంబులరసిన నేమిగన్న
నేమివిన్నను శ్రీగిరి నేగకున్న

జన్మసాఫల్యమదిసున్న జగతినెన్న
శ్రీగిరి...............చిద్విలాస॥

తే॥ సంతతముసన్న భక్తి సంస్కరణసేయ
పూనికదలిర్ప నెవేళ బూజసేయ
సంతసముసేతు మదినెప్పుడలరనిత్య
శ్రీగిరి...............చిద్విలాస॥

తే॥ ఎచ్చటనోయున్న జనివాడనెన్న నేల
నరయ బ్రత్యక్షకైవల్య మనగదగిన
నీదు శైలంబుజూచితి నిఖిలవేద్య
శ్రీగిరి...............చిద్విలాస॥

మంగళిక.

తే॥ శ్రీగురుహస్తము సకలంక చిత్తసదన
ధ్యానమొనరించి భక్తసత్తములవలన
వీరశైవసదాచార విధులనెరిగి
గురుచరేశ్వర పూజల నెరపుచుంటి
నీశనీదివ్యచారిత్ర మెలమిదెల్ప
గ్రంథశోధనకాలంబు గడపుచుంటి

జ్ఞానసంపన్నులే బంధుగణముగాఁగ
యతఘుసేవభక్తి యొసఁగముగాఁగ
నిన్ను గొల్చెదమని యతిగ
నమ్మియుంటిని పరమేశ నెమ్మితోడ
నన్ను తగునాలవాల నీకన్న వేరు
దైవములు లేరు రక్షించుదాతవీవ
యిచ్చట భ్రమరాంబతో వసియించుటెరిగి
గుట్టలును మిట్టలును దాటిపట్టడవిని
గన్న శ్రీపురాంగణంబు జంగాలపల్లి
ముఖ్యనాగలింగములనన్నిఁ జూచి
హాటకేశ్వర శిఖరేశ్వరాదిదివ్య
ధామములనుగాంచి యానందమూర్తివైన
నిన్ను గనులారదర్శింప నేటికిటకు
వచ్చితిని వేశ్య-శివరాత్రి ముచ్చటరయ
సాక్షి గణపతిగనుగొని సన్నుతించి
స్వామి నీమనసేవల జంగమువర
భక్తిభావనలనుగంటి పావనాంగ
దురితదళనసమూలనాశ ధూర్జటీశ

రతులు నైవేద్యములు మహోత్సవములర్చ
మంగళధ్వనులెసఁగ మృదంగఘోష
మలరఘంటలుమ్రోయంగ నలుదెసలను
ప్రమథులును నందికేశులు ద్వారపాలు
లైనభృంగియుఁ జండియునధికభక్తి
గొలువఁ గొలువున్నలోకేశ దొలఁగెనఘము
భవభయముపాసె కైవల్యపదవిచెలఁగె
నేఁడెధన్యాత్ముఁడైతిని నిగమవేద్య
శరణుశరణంటిఁబ్రోవుము కరుణఁజూడుము
వినుముచాగంటి వంశజ వీరభద్ర
గురుకటాక్షంబు సంధిల్లఁగూర్చినట్టి
విమలమతితోడ చాగంటివీరమాంబ
శ్రీగిరి..............చిద్విలాస॥

కీర్తన.

ప. శ్రీశైలనాథుసత్కటాక్షసిద్ధిపడయువారికిన్
వాసిగఁజేకూరును కైవల్యపదవిధామునకిన్॥

1. పరమపదమానిసియుత్తిండు పరదముసురప్రా
[illegible]। పర[illegible] క[illegible]। న[illegible]

తరంబుచోద్యముగ ॥శ్రీ॥

2. నారదాది మునులుసురలు! నారతంబుగొల్వ
గను! భూరిప్రభవోన్నతి గొలువుండునావ
ము నిత్యముగ॥శ్రీ॥

3 సారమునిగానిమాయ! ననధిదేల్చిభక్త
లను! కోరిపాలించు మరియు దీనజననిధానముకై

4 ఇంతకంటెవేరుదైవ మెందు లేదు చూడ
గను! సంతతమును గొలువవలయు జనులు
నిర్మలాత్ములై ॥శ్రీ॥

5 శ్రీరమాంబభక్తురాలు విపులముగను దెల్పెడిన్
సారమైనవాక్యములివి స్వాంతముల
ను నిల్పుడీ ॥శ్రీ॥

మంగళహారతి.

ప. మంగళమిదెగైకొనుమా! మహానియశ్రీ మల్లి
కార్జున మహాలింగ ॥మం॥

1. మంగళము శ్రీమాంతరంగ! మానివరహృద
యాబ్జభృంగ! గంగశ్రీ భ్రమరాంబ గాత్రకలిత
శృంగారాంగలింగ ॥మం॥

చ. నందినాగాభరణుడు। వందితశ్రీ। యిందుశేఖర
శోభనము ॥మం॥

2. చందనంబిడగానుము నిరతము చెందముల రగని
న్నినమ్మితి। నందియుంబులు పిడిసిపద।
మందనిర్మితి లక్ష్యమంతయు ॥మం॥

చ. కందర్పహరభాసురా। శ్రీహరిప్రియ సుందరగిరి
శేశ్వరా ॥మం॥

3. ఎందుజూచిన నీవెదిక్కయి। యుందువనుచును
వేదమ్ములయు। బొందుగా చాటింపుచుందును ఓ
ధనావనపావనా ॥మం॥

చ. నిత్యమంగళదాయకా। మృత్యుంజయ। భృత్యు
నమునుగావుము ॥మం॥

సత్యశాశ్వత కీర్తి శోభిత। సాధుజనసుమనోహ
రా। నిత్యమును చాగంటివిరచిత భృత్యుగాసి
శోభనమా ॥మం॥

ఔషధములపట్టీ.

... స్వస్థము గూర్చిన ... సంఖ్య వా:
... 96 గా ... మాత్రలు 100 32-8-0
... -12 ... సమస్త
... పూర్తిగా ...
... కరిగించివేసిన ... మనము. ...
... నవసరముండదు. ... వారి
... ఉపయోగించుము. రు 0—8—0

... -6 డోసులు రు 1-0-0 ...
... చేయబడిన రసాయనము. ... రోగము
...

... —6 డోసులు రు 1 10-0 ...
... చేయబడినది. ... బాగుచేసి
... చేయును. ...
... వారందరికి ...
... ఉపయోగకరము.

...

... & కో, ఏలూరు ...